TJ99 అనుక్షణం జనం కోసం NEWS

WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguiyothidaily.com

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం




PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA

సంపుటి:01 సంచిక:314 ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ పేజీలు:04 తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 03-04-2026 వెల రూ.4.00



## యుద్ధం కొనసాగించడానికి కారణమేంటి

- ఇరాన్ యుద్ధంపై ఆస్ట్రేలియా ప్రధాని సంచలన వ్యాఖ్యలు
- ఇంకా సాధించాల్సింది ఏముందని అల్బనీస్ సూటి ప్రశ్న
- అమెరికా, ఇజ్రాయెల్‌ను నిలదీసిన ఆస్ట్రేలియా ప్రధాని
- యుద్ధం కొనసాగించడానికి కారణమేంటని నిలదీత

2



2

## భారత నౌకలకు డోకా లేదు..

### హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

- హోర్ముజ్ జలసంధిలో భారత నౌకల భద్రతపై ఆందోళన వద్దన్న ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో జలసంధిపై ఆంక్షలు
- ఇప్పటివరకు 8 భారత నౌకలను సురక్షితంగా బయటకు పంపిన ఇరాన్
- భారత్‌కు రావాల్సిన మరో 19 నౌకలు ఇంకా జలసంధిలోనే చిక్కుకుపోయిన వైనం
- భారత్, చైనా, రష్యా వంటి మిత్ర దేశాలకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ప్రకటన

# దేశాన్ని మళ్లీ నిర్మిద్దాం..

### విధ్వంసం తర్వాత పునర్నిర్మాణానికి ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ పిలుపు

- అమెరికా-జాయినిస్ట్ దాడులతో ధ్వంసమైన దేశాన్ని పునర్నిర్మించాలని ఇరాన్ సుప్రీం లీడర్ పిలుపు
- మినాబ్‌లో బాలికల పాఠశాలపై దాడిలో 186 మంది మరణించారని వెల్లడి
- ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా దేశవ్యాప్తంగా మొక్కలు నాటాలని ప్రజలకు సూచన
- శత్రువులు పర్యావరణాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారని ఆరోపణ
- ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా దేశ ప్రజలకు మొజ్తబా ఖమేనీ సందేశం

2



తెలుగుజ్యోతి,డెస్క్

అమెరికా- జాయినిస్ట్ (అమెరికా, ఇజ్రాయిల్) శక్తులు ఎలాంటి రెచ్చగొట్టే చర్యలు లేకుండానే దాడులు చేసి విధ్వంసం సృష్టించాయని, ఈ దాడిలో ధ్వంసమైన మౌలిక

# పాలన నా చేతుల్లో లేదు

### ఆ అధికారుల నిర్బంధం తెలియదు : మమతా బెనర్జీ

- మాల్దా జిల్లాలో 'సర్' విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారుల నిర్బంధం
- అధికారుల నిర్బంధానికి బాధ్యులు ఎవరో తనకు తెలియదన్న మమతా బెనర్జీ
- అధికారాలన్నీ ఈసీ చేతిలోకి వెళ్లాయన్న మమతా బెనర్జీ

2



తెలుగుజ్యోతి,డెస్క్

మాల్దా జిల్లాలో 'సర్' విధుల్లో ఉన్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించిన విషయం తనకు తెలియదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. ఈ నెలలో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ క్రమంలో అధికారులను నిర్బంధించడం ఆ రాష్ట్రంలో తీవ్ర దుమారం

# ఏఐ కారణంగా ఉద్యోగ నష్టాలు..

### కల్వకుంట్ల కవిత కీలక సూచనలు

- మూడంచెల ప్రత్యేక చట్టం అవసరమన్న కవిత
- 'ఎక్స్' వేదికగా ఉద్యోగాల కోతపై స్పందించిన కవిత
- జాతీయ, రాష్ట్రస్థాయి పర్యవేక్షణ యంత్రాంగం అవసరమని సూచన

2



తెలుగుజ్యోతి,హైదరాబాద్

కృత్రిమ మేధ (ఏఐ-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కారణంగా చాలామంది ఉద్యోగాలు పోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల

# దుస్సాహసానికి పాల్పడితే

### రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

- భారత్ ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని కేంద్రమంత్రి హెచ్చరిక
- పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా హెచ్చరించిన రాజ్‌నాథ్
- ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదన్న కేంద్రమంత్రి

2



# పలికింది కిషన్ రెడ్డి పలికించింది రేవంత్ రెడ్డి

- రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారన్న హరీశ్ రావు
- ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టిన పాపంలో కిషన్ రెడ్డి పాత్ర ఉందని ఆరోపణ
- రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారన్న హరీశ్ రావు

2



తెలుగుజ్యోతి,హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారని విమర్శించారు. సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి అని ఆరోపించారు. నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు, తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం కూడా అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఈ పాపంలో కిషన్ రెడ్డి పాత్ర కూడా ఉందని అన్నారు. ఉద్యమం సమయంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి, మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మరిచిపోయారా అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. ఇది వారి కుట్రకు నిదర్శనమని విమర్శించారు.

**రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు**

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే

# 2 లక్షల కొత్త పెన్షన్లు..

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

- చేయూత కింద 2 లక్షల కొత్త పెన్షన్లకు ప్రభుత్వం ఆమోదం
- బడ్జెట్‌లో రూ.233 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కార్
- మూడేళ్లుగా పేరుకుపోయిన 12 లక్షలకు పైగా దరఖాస్తులు
- లబ్ధిదారుల ఎంపిక అధికారులకు అతిపెద్ద సవాల్

2

తెలుగుజ్యోతి,హైదరాబాద్

తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2

# ఈసారి కేరళలో కొత్త ప్రభుత్వం : మోదీ

### ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోందని వ్యాఖ్య

2



తెలుగుజ్యోతి,డెస్క్

కేరళలో బీజేపీకి మద్దతు పెరుగుతుందని, తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం ఇందుకు నిదర్శనమన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోందని స్పష్టమవుతోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కేరళలోని బీజేపీ బూత్ కార్యకర్తలతో వర్చువల్?గా సమావేశమై ప్రసంగించారు. ప్రతి ఇంటినీ సందర్శించి ఈసారి బీజేపీ-ఎన్‌డీఏకు అవకాశం ఇవ్వమని ప్రజలను కోరాలని ప్రధాని మోదీ బూత్ కార్యకర్తలను కోరారు. కేరళలోని ప్రతీ కార్యకర్త ఒక మోదీ అని కొనియాడారు. ఈ క్రమంలోనే సందర్భానికి తగ్గట్టుగా రాణించాల్సి ఉంటుందన్న ప్రధాని మోదీ, కేరళ బ్యాటర్? సంజు శాంసన్?ను ప్రస్తావించారు. "సంజు శాంసన్? ప్రదర్శనల్లో మనం దీనిని తరచుగా చూస్తుంటాం. ప్రపంచ కప్ సమయంలో, టోర్నమెంట్ కీలకమైన నాకౌట్ దశకు చేరుకున్నప్పుడు అతడి ప్రదర్శన పతాక స్థాయికి చేరింది. ఆరంభం

ALL ARE CONTINUE 2 PAGE

# 2 లక్షల కొత్త పెన్షన్లు..

**మొదటి పేజీ రువాయి**

లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు.ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.

# యుద్ధం కొనసాగించడానికి కారణమేంటి

**మొదటి పేజీ రువాయి**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ, అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రదేశమైన ఆస్ట్రేలియా నుంచి అనూహ్య వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ కూటమి కొనసాగిస్తున్న దాడుల ఉద్దేశాన్ని ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ సూటిగా ప్రశ్నించారు. ఈ యుద్ధానికి ముగింపు ప్రణాళిక ఏంటని ఆయన నిలదీశారు.నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ప్రసంగించిన అల్బనీస్, "ఇరాన్‌లో ఇంకా సాధించాల్సింది ఏముంది?" అని నేరుగా వేసిన ప్రశ్న అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఇరాన్ అణ్వాయుధాలు పొందకుండా నిరోధించడం, దాని సైనిక సామర్థ్యాన్ని తగ్గించడం వంటి అమెరికా ప్రాథమిక లక్ష్యాలకు తాము మద్దతిచ్చామని ఆయన గుర్తుచేశారు. అయితే, ప్రస్తుత దాడులతో ఆ లక్ష్యాలు ఇప్పటికే నెరవేరాయని, అయినప్పటికీ యుద్ధాన్ని ఎందుకు పొడిగిస్తున్నారో అర్థం కావడం లేదని అభిప్రాయపడ్డారు.ఈ సంక్షోభం ఎంతకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అంత నష్టమని, ముఖ్యంగా ఇంధన ధరలు, సరఫరా వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతుందని అల్బనీస్ హెచ్చరించారు. ఈ యుద్ధం ప్రారంభించే ముందు తమను ఎవరూ సంప్రదించలేదని స్పష్టం చేసిన ఆయన, ఆస్ట్రేలియా ఇందులో ప్రత్యక్షంగా పాలుపంచుకోవడం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ, భౌగోళికంగా దూరంగా ఉన్నా ఆర్థికంగా తాము భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాకు కీలక మిత్రపక్షంగా ఉన్న దేశం నుంచి ఇలాంటి విమర్శలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పాలన నా చేతుల్లో లేదు

**మొదటి పేజీ రువాయి**

రేపుతోంది. సాగర్‌దిఘిలో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ, అధికారుల నిర్బంధం తనకు తెలియదని, ప్రస్తుతం పాలన తన చేతుల్లో లేదని స్పష్టం చేశారు.అధికారుల నిర్బంధానికి బాధ్యులు ఎవరో తనకు తెలియదని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయమై తనకు ఎవరూ సమాచారం కూడా ఇవ్వలేదని చెప్పారు. పరిపాలన తన చేతుల్లో లేదని, శాంతిభద్రతలను ఎన్నికల సంఘం నియంత్రిస్తోందని తెలిపారు. వారంతా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట వింటున్నారని అన్నారు. అధికారులను కూడా కేంద్రం మార్చిందని ఆరోపించారు. తన అధికారాలన్నీ ఈసీ చేతిలోకి వెళ్లాయని అన్నారు.ఓటర్ల జాబితా సమగ్ర సర్వే (ఎస్ఐఆర్)పై ప్రజలు చాలా కోపంగా ఉన్నారని మమతా బెనర్జీ అన్నారు. మాల్దాలో జరిగిన అధికారుల నిర్బంధం ఘటన బీజేపీ కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికను రద్దు చేయించి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని బీజేపీ భావిస్తోందని అన్నారు. న్యాయాధికారులకు రక్షణ కల్పించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని ఆరోపించారు. తనకు అర్ధరాత్రి సమయంలో ఒక జర్నలిస్టు ద్వారా నిర్బంధం విషయం తెలిసిందని వెల్లడించారు.

# దేశాన్ని మళ్లీ నిర్మిద్దాం..

**మొదటి పేజీ రువాయి**

సదుపాయాలను పునరుద్ధరించి దేశాన్ని పునర్నిర్మించేందుకు దేశవ్యాప్తంగా కృషి చేయాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ పిలుపునిచ్చారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే, జాతీయ ప్రకృతి దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన ఈ సందేశం ఇచ్చినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ ప్రెస్ టీవీ ఒక కథనంలో వెల్లడించింది. ఇటీవలి ఘర్షణల తర్వాత దేశ భవిష్యత్ శ్రేయస్సు కోసం జాతీయ ప్రయత్నాలు సాగాలని ఆయన స్పష్టం చేశారు.దివంగత అయతొల్లా అలీ ఖమేనీ కుమారుడైన మొజ్తబా ఖమేనీ, శత్రువుల దాడులు కేవలం ప్రజలనే కాకుండా దేశ భూభాగాన్ని, సహజ పర్యావరణాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "క్రూరమైన అమెరికా, జాయినిస్ట్ శత్రువులు తమ అనాగరిక చర్యలలో ఎలాంటి మానవ, నైతిక పరిమితులు పాటించడం లేదు. ఇలాంటి సమయంలో దేశం అంతర్గత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి" అని ఆయన వ్యాఖ్యానించినట్లు ప్రెస్ టీవీ పేర్కొంది. ఇరాన్ ఉజ్వల భవిష్యత్తు కోసం చేపట్టే ప్రతి ప్రయత్నం ఎంతో విలువైందని, అవసరమని ఆయన నొక్కిచెప్పారు.ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన తన సందేశంలో నివాళులర్పించారు. ముఖ్యంగా దేశంలోని దక్షిణ నగరమైన మినాబ్‌లోని ఒక బాలికల పాఠశాలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 186 మంది విద్యార్థినులు మరణించినట్లు ప్రెస్ టీవీ నివేదించింది. "పిల్లలను చంపే రాక్షస అమెరికా, జాయినిస్ట్ దుర్మార్గులు పాఠశాలలోని పసిమొగ్గలను కిరాతకంగా బలిగొన్నారు" అని ఖమేనీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా, దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన ప్రజలను కోరారు. కొనసాగుతున్న యుద్ధంలో మరణించిన వారి జ్ఞాపకార్థం ఇరాన్ ప్రజలు తమ భూమి అంతటా 'ఆశ అనే మొక్కను' నాటుతున్నారని ఆయన అన్నారు. ఈ మొక్కలు రాబోయే సంవత్సరాల్లో ఫలవంతమైన, ఆశీర్వాద వృక్షాలుగా ఎదుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంతీయ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, నౌరోజ్ (వసంతకాల వేడుకలు) సందర్భంగా ఇరాన్ ప్రజలు దృఢమైన సంకల్పంతో, గౌరవంతో నిలబడ్డారని ఆయన ప్రశంసించారు

# ఈసారి కేరళలో కొత్త ప్రభుత్వం : మోదీ

**మొదటి పేజీ రువాయి**

నుంచి ముగింపు వరకు అతడి ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయి. ఇవి ఒక నిజమైన క్రీడాకారుడి లక్షణాలు. ఒక గొప్ప ఆటగాడు తన జట్టుకు అత్యంత అవసరమైనప్పుడు ఎల్లప్పుడూ రాణిస్తాడు. అదేవిధంగా ఓటింగ్ రోజున, ప్రతి ఇంటినీ చేరుకోవడానికి మనం చేసే ప్రయత్నాలు మరింత బలంగా ఉండాలి. ఈ సమయంలోనే మీ అంకితభావం అత్యంత ముఖ్యం. విజయాన్ని సాధించడానికి మీరు అదనపు గంటలు పనిచేయాల్సి రావచ్చు." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.మరోవైపు అధికార ఎల్?డీఎఫ్?, ప్రతిపక్ష యుడీఎఫ్?పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. సమాజాన్ని విభజించడానికి, ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్టను దెబ్బతీయడానికి మతతత్వ శక్తులతో చేతులు కలుపుతున్నాయన్నారు. కాంగ్రెస్ తన గాంధేయ సిద్ధాంతాన్ని విడిచిపెట్టి మావోయిస్ట్ ముస్లిం లీగ్ కాంగ్రెస్?గా మారిందని ఆరోపించారు. "కేరళకు చెందిన ప్రజలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నివసిస్తూ పనిచేస్తున్నారు. అయితే, కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలు సహజంగానే ఇలాంటి వారికి కోపం తెప్పించగలవు. ఫలితంగా విదేశాల్లో నివసిస్తున్న కేరళీయులు ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. అయినప్పటికీ, తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేస్తూనే ఉంది. తద్వారా మన ప్రజల భద్రత, శ్రేయస్సును ప్రమాదంలో పడేస్తోంది." అని ప్రధాని మోదీ అన్నారు.కేరళలోని ప్రస్తుత పరిస్థితితో చాలా మంది యువతలో అశాంతి, నిరాశ నెలకొందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. "ఎల్‌డీఎఫ్ లేదా యుడీఎఫ్ అధికారంలో ఉన్నా, తాము వేరే చోట అవకాశాలు వెతుక్కోవాల్సిందేనని యువత భావిస్తున్నారు. అయితే, రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, స్టార్టప్‌లు, పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందనే ఆశతో వారు ఇప్పుడు బీజేపీకి అవకాశం ఇవ్వడానికి మొగ్గు చూపుతున్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఓట్లు అడగండి. కాంగ్రెస్, కమ్యూనిస్టులకు 75 ఏళ్లుగా పాలించే అవకాశం ఇచ్చారు. బీజేపీ-ఎన్‌డీఏకు కేవలం ఐదేళ్లు ఇవ్వమని ప్రజలను కోరండి. మా పార్టీ కార్యకర్తలకు ఎక్కడ అవకాశం ఇచ్చినా, వారు శ్రద్ధగా, సమర్థంగా సమాజానికి సేవ చేశారని చెప్పండి" అని ప్రధాని మోదీ సూచించారు.

# భారత నౌకలకు దోకా లేదు..

**మొదటి పేజీ రువాయి**

ఇజ్రాయెల్, అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించిన ఇరాన్.. భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. "భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు" అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం గురువారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది.ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హర్మూజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపోకలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహపూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిగ్బంధనం వల్ల భారత్ సహా పలు దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఇప్పటికే 8 భారత నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో దీఔ క్=, దీఔ జూవీ అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 94,000 టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే, భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయని అధికారులు తెలిపారు.ఇటీవల జరిగిన మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు. చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా, విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నౌకలు జలసంధిలో నిలిచిపోయినట్లు సమాచారం.

# ఏఐ కారణంగా ఉద్యోగ నష్టాలు..

**మొదటి పేజీ రువాయి**

కవిత కిలక సూచన చేశారు. ఏఐ వల్ల జరుగుతున్న ఉద్యోగ నష్టాన్ని అధిగమించడానికి మూడంచెల ఒక ప్రత్యేక చట్టం అత్యవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.ఒకటి జాతీయ, రాష్ట్రస్థాయి పర్యవేక్షణ యంత్రాంగం, రెండోది సామాజిక రక్షణ, పరిశ్రమ భాగస్వామ్యం మరియు నైపుణ్యాభివద్ధి పెంచడం ద్వారా ఏఐ ఆధారిత ఉద్యోగ నష్టాన్ని అధిగమించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సూచనలతో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కార్యాలయానికి ట్యాగ్ చేశారు.

**చేనేత కార్మికుల జీవితాలు అంధకారంలోకి నెట్టేసే కుట్ర**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో చేనేతకారుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసే కుట్రలు చేస్తోందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనిఫామ్‌ల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆర్డర్లపై ఎంతోమంది చేనేత కార్మికులు ఆధారపడ్డారని, ఈ ప్రభుత్వం వారి పొట్ట కొట్టిందని విమర్శించారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే రూ.105 కోట్ల విలువైన యూనిఫామ్‌ల ఆర్డర్ ద్వారా వేలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంటుందని తెలిపారు. కానీ ఈసారి ఆర్డర్ రద్దు చేయడం దారుణమని అన్నారు. సంక్షేమ శాఖలు, ఇతర డిపార్టుమెంట్లకు సంబంధించిన రూ.200 కోట్ల విలువైన దుప్పట్లు, ఇతర దుస్తుల పంపిణీకి సంబంధించిన ఆర్డర్‌ను సైతం టెస్కోకు ఇవ్వకపోవడం కార్మికులను సంక్షోభంలోకి నెట్టివేయడమేనని ధ్వజమెత్తారు.గడువు ముగిసినప్పటికీ టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా ఆ సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తమకు కావాల్సిన ప్రైవేటు వ్యక్తులకు ఈ ఆర్డర్లను ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చనేత కార్మికులకు అన్యాయం చేసే చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# పలికింది కిషన్ రెడ్డి పలికించింది రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ రువాయి**

ఈరోజు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని ఆరోపించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? అని నిలదీశారు. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధమో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు.పంట పొలాల్లో పారుతున్న కాలేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా? అని సవాల్ చేశారు. మీరు క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా? అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీ బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం వల్ల ఉపయోగంలేదని కిషన్ రెడ్డి గొంతు చించుకున్నారని ఆరోపించారు. కానీ గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలు నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధమా లేక అవివేకమా అని ప్రశ్నించారు.నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' రిపోర్ట్ ప్రకారం, "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం ఉంది. 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే" అని కుండబద్దలు కొట్టిందని అన్నారు. ఇది కిషన్ రెడ్డి కళ్లకు కనబడటం లేదా అని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చెప్పింది మాత్రమే ఆయన చెవుల్లోకి వెళుతున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. పూటకో తీరు మాట్లాడటం రాజనీతి కాదని హితవు పలికారు.కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని మా ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడితే, మీరు దాన్ని సమర్థించకపోగా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది మాత్రం రేవంత్ రెడ్డేనని వ్యాఖ్యానించారు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని వినిపించకపోవడం సిగ్గుచేటని హరీశ్ రావు అన్నారు.

# దుస్సాహసానికి పాల్పడితే

**మొదటి పేజీ రువాయి**

పశ్చిమాసియాలో యుద్ధం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో, పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకుని భారత్‌పై అనాలోచిత ఆలోచన చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని అన్నారు. కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా పరోక్షంగా హెచ్చరించారు. పొరుగుదేశం ఉగ్రవాద చర్యలకు గతంలో ధీటుగా బదులిచ్చామని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊహించనిరీతిలో భారత్ స్పందిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని కూడా ఆసక్తికర వ్యాఖ్య చేశారు.యూరి దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గామ్ దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా స్పందించిందని తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ నెలలో పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# గోపీనగర్ లో శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ యాత్ర

**ముఖ్య అతిగా పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ ,**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, ఏప్రిల్ 2:**
శ్రీ హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపీనగర్లో 'శ్రీ వీర హనుమాన్ విజయోత్సవ యాత్ర' ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ , శ్రీ రామ్ నగర్ డివిజన్ నాయకలు విజయ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా బాపునగర్‌లోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విజయోత్సవ యాత్రకు రవి యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.
ఈ కార్యక్రమాన్ని బెల్గాం కేశవ్, ఆచ్మల్ల పాండు గౌడ్,



ఆచ్మల్ల అర్వింద్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు కలిసి ఘనంగా నిర్వహించారు.



భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో యాత్రను విజయవంతం చేశారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి

**తెలుగుజ్యోతి, మియాపూర్ ఏప్రిల్ 2:**
బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ ఏఎక్స్ రోడ్డు వద్ద గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పి ఏ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నాను అని ,ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పి ఏ సి ఛైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పి ఏ సి ఛైర్మన్ గాంధీ కొనియాడారు. సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పి ఏ సి ఛైర్మన్ గాంధీ అన్నారు..సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 -- 12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.





పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘుల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుత్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని పి ఏ సి ఛైర్మన్ గాంధీ అన్నారు.
శేరిలింగంపల్లి మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,నాగరాజు, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ ని మూసివేసిన ఘనత, మీ కుటుంబం దక్కింది

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**
ఆమదాలవలస నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ తన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే రాష్ట్ర పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ పై మండిపడ్డారు. నేను మీ కాలి గోటికి పనికిరాని అని. జగన్మోహన్ రెడ్డి దిక్కు లేక నిన్ను ఇంచార్జిగా పెట్టుకున్నాడని, నీ వెనుక ఎవరున్నారని, ఏం పదవులు చేసి వచ్చావని, అంటున్నావు.నేను వైసీపీ ఇన్చార్జిగా ఇక్కడ ఉండటం వలన మీ కుటుంబం యొక్క రాజకీయ గోడలు ఎక్కడ పగిలిపోతాయని, అబ్రతాభావానికి గురై, నిరుత్సాహానికి లోనై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావు కూన రవికుమార్ నీ చరిత్ర ఒకసారి తిరిగి చూసుకో నీ సొంత గ్రామం పెనుబర్తిలో, దల్ల వలస సర్పంచుకు ఎంపీటీసీలకు పోటీ చేసి ఓడిపోయిన నీవు, ఎన్.ఆర్.జి.ఎస్ (ఉపాధి హామీ పథకం) పోస్ట్ ఆఫీస్ లో కూలీలకు పడిన డబ్బుల్ని నీ చేతి వేళ్ళతో, కాళ్ల వేళ్ళతో, ఒక చెట్టు కింద కూర్చొని, వేలు ముద్రలు వేసిన ఘనత నీదే.ఆమదాలవలసలో షుగర్ ఫ్యాక్టరీ మూసివేసిన ఘనత, మీ కుటుంబం దక్కింది.కూన రవికుమార్ వలనే ఆమదాలవసల లో వ్యాపారస్తులు విడిచిపెట్టి వెళ్లిపోయిన ఘనత, మీకే దక్కిందని ఆయన మండిపడ్డారు.మీ తమ్ముడు కోర్టులో గుమస్తాగా పనిచేస్తుంటే, మీరు మాత్రం కోటీశ్వరులుగా ఎలా ఎదిగారు, మీ నాన్నగారు ఇద్దరికీ సమానమైనటువంటి ఆస్తి పంపకాలు జరిపారు.చిన్న చిన్న ఉద్యోగస్తుల పొట్టలు కొట్టి, ఇసుక మాఫియా కంకర, దేవాదాయ భూమిని ఆక్రమించుకొని నువ్వు కోటీశ్వరుడు అయ్యావు.దీనికంతటికి 2029లో ప్రజలు తీర్పు చెపుతారని నోరు అదుపులో పెట్టుకోవాలని చింతాడ రవికుమార్ హెచ్చరించారు.ఎమ్మెల్యే పదవిలో ఉన్న కూన రవికుమార్ ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఇసుక, నీరు, మట్టి వంటి సహజ వనరుల దందాల్లో నిమగ్నమై అవినీతి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.
ప్రజల ఆస్తులను కాపాడాల్సిన నాయకుడు, వాటిని దోపిడీ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాస స్థలాలను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి


**నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్**




**తెలుగుజ్యోతి, మియాపూర్ ఏప్రిల్ 2:**
నడిగడ్డ తండావాసులు శేరిలింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయ ఆఫీసర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.
తదంతరం మేము గత 50 సంవత్సరాలకు పైగా ఈ ప్రాంతంలోనే జీవించుచున్నాము. మేమంతా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర మైనార్టీ వర్గాల చెందిన, వెనుకబడిన, పేదవాళ్ళము. ఈ ప్రాంతం చుట్టుపక్కల కూలి పనులు చేస్తూ మరియు ఇతర చిన్న చిన్న పనులు చేస్తూ జీవిస్తున్నాము, మరో ప్రాంతానికి మమ్ములను వేరే ప్రాంతానికి తరలించిన మా జీవనోపాధికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ప్రభుత్వం నుండి మాకుఎలాంటి లబ్ది కలగా పోయిన మాకు మేమే జీవనోపాధి కల్పించుకుని బతుకుతున్నాం. ఈ పరిస్థితుల్లో మరో ప్రాంతానికి తరలించి గృహ నిర్మాణం జరిపి మా జీవనోపాధికి ముప్పు చేయకండి, ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేసిన వాగ్దానాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కింద పేదలు నివసిస్తున్న స్థలాలలో ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ని అమలు చేయాలని అందులో భాగంగామా తండా లో ఉన్న పేద ప్రజల ఇండ్లకు ప్రతి ఒక్కరికి 5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పుడు మేమున్న స్థలాల లో యధాతదా గా మా ఇండ్లు మేము నిర్మించుకొనుటకు ప్రభుత్వం అనుమతించాలని తండా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# కణితి విజయలక్ష్మి కి బార్ అధ్యక్షురాలుగా బాధ్యతలు

**తమను ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదములు**



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**
ఆమదాలవలస పట్నంలో మొన్న జరిగినటువంటి బార్ అసోసియేషన్ నిర్వహించిన ఎన్నికల్లో కనిత విజయలక్ష్మి విజయం సాధించారు. అయితే ఈరోజు నూతనం గా 4వ సారి బార్ అధ్యక్షరాలు గా ఎన్నికైన కణితి విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షులు అన్నెపు సత్యం అకౌంట్స్ తో కూడిన బాధ్యతలు అప్పగించి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు అప్పగించారు. ఆమె మాట్లాడుతూ ఈ బాధ్యతలని నేను గర్వంగా తీసుకొని ఈ బారు అసోసియేషన్ ని ముందుకు నడిపిస్తానని తెలిపారు. అలాగే నూతన భవన నిర్మాణం ధ్యేయంగా పనిచేస్తామని ప్రతి బార్ సభ్యులు అందరూ కలిసికట్టుగా పనిచేసి నూతన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అందరూ పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ఘన సన్మానం

**ఏప్రిల్ 2 తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి సంగారెడ్డి రిపోర్టర్.**
సంగారెడ్డి జిల్లా కోర్టులో ఇటీవల జరిగిన ఎన్నికల్లో సదాశివపేట పట్టణానికి చెందిన పి సంజీవరెడ్డి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా విజయం సాధించిన సందర్భంగా సదాశివపేట పట్టడానికి చెందిన కోడూరు రమేష్ సదాశివపేట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు నర్సింహారెడ్డి, ఎండి రహీం బి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు, బ్రహ్మానంద రెడ్డి బిజెపి నాయకులు, నాయకులునరసింహ గౌడ్ తదితరులు జిల్లా కోర్టు సమావేశ మందిరంలో ఈ సంజీవరెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అదనపు కట్నం వేధింపులు తట్టుకోలేక మహిళ ఆత్మహత్య

**తెలుగుజ్యోతి, మియాపూర్ ఏప్రిల్ 2:**
మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సి ఐ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, బీహార్ రాష్ట్రానికి చెందిన ఇషిక యాదవ్ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నీరజ్ బన్సల్ 2020 సంవత్సరంలో సోషల్ మీడియా ద్వారా పరిచయం ఏర్పరచుకుని పరస్పరం ప్రేమించుకున్నారు. అనంతరం పెద్దల సమక్షంలో 20-02-2026 తేదీన వివాహం చేసుకున్నారు.
వివాహానంతరం దంపతులు మియాపూర్‌లోని మక్త మహబూబ్‌పేట్ ప్రాంతంలోని ఒక అపార్ట్మెంట్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు.
అయితే, ఇటీవల కాలంలో అదనపు కట్నం తీసుకురావాలని భర్త నీరజ్ బన్సల్ తన భార్య ఇషిక యాదవ్‌ను మానసికంగా వేధిస్తున్నాడని ప్రాథమికంగా తెలిసింది. ఈ వేధింపులను తట్టుకోలేక ఇషిక యాదవ్ తమ నివాసంలోని హాల్‌లో ఫ్యాన్‌కు చున్నీ సహాయంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.
బుధవారం ఉదయం సమయంలో భర్త గమనించి స్థానికుల సహాయంతో ఆమెను కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.
మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం
# ధైర్యానికి ప్రతీక,సమానత్వానికి చిహ్నం ..

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ..**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఏప్రిల్ 2:**
తెలంగాణ తొలి రాజు,బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి,తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా టి పి సి సి జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది అని పదవి కోసం కాదు ప్రజల కోసం పోరాడాలి మనం అందరం సంకల్పం చేద్దాం ప్రజల అభివృద్ధి కోసం,సమానత్వం కోసం,న్యాయం కోసం నిరంతరం కృషి చేద్దాం.సామాన్య కుటుంబంలో జన్మించిన ఒక వ్యక్తి, అన్యాయానికి ఎదురు నిలబడి రాజ్యాన్ని నిర్మించడం అంటే అది సాధారణ విషయం కాదు.అది ధైర్యం,ఆత్మవిశ్వాసం,ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక పాపన్న గౌడ్ అదే చేసి చూపించారని,ఆయన పోరాటం కేవలంఅధికారానికి కాదు అది సమానత్వానికి,న్యాయానికి,స్వాభిమానానికి చేసిన పోరాటం అని అన్నారు..
ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రమణ మూర్తి,యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్,కావూరి ప్రసాద్,బలింగ్ గౌతమ్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు,ఏకాంత్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, యాదగిరి గౌడ్,సురేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,వినయ్ కుమార్ పుట్టా,శ్రీనివాస్ గౌడ్,రవి కుమార్ గౌడ్,తాండ్ర రాంచందర్,రాములు గౌడ్,నర్సింహ గౌడ్, యాదయ్య గౌడ్, పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## గ్రామపంచాయతీ అనంతసాగర్ లో ప్రజా పాలన
# ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు

**ఏప్రిల్ 2 తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి కొండాపూర్.**
ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక లో భాగంగా కొండాపూర్ మండలం అనంసాగర్ గ్రామపంచాయతీ లో ఈరోజు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ నర్సింలు అధ్యక్షత వహించారు. సర్పంచి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో కొండాపూర్ ఎం ఆర్ ఓ అశోక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ వార్డు సభలు నిర్వహిస్తున్నారు అన్నారు. గ్రామసభలో గ్రామ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకొని ప్రభుత్వ అధికారులకు పంపాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఉన్న సమస్యల్ని గ్రామ అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు తయారుచేసి అధికారులకు పంపించాలని తెలియజేశారు. మేము జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుటకు ప్రయత్నం చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇల్లు, ఓల్డ్ ఏజ్ ,వితంతు పెన్షన్ రాని వాళ్ళ దగ్గర నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులు ప్రభుత్వం ఇవ్వాలని కోరినారు. సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, పెన్షన్స్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేయవలసిందిగా కోరినారు. సమ్మర్ సీజన్ ఉన్నది కాబట్టి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. మంచినీటి కొడతా రాకుండా ముందుగానే గమనించి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరా, పాండురంగారెడ్డి ఉపసర్పంచ్, పంచాయతీ సభ్యులు అంబేద్కర్, శ్రీకాంత్ ,రవి ,అనిల్ ,సిహెచ్ రాములు, పాల్గొన్నారు. గ్రామ ప్రజలు వేమారెడ్డి ,జయప్రకాష్, రామన్న ,కహీం, లక్ష్మారెడ్డి, అంగన్వాడీ టీచర్స్, డ్వాక్రా గ్రూపు మహిళా నాయకురాలు, యువకులు మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్దల మధ్య హనుమాన్ జయంతి విజయోత్సవ వేడుకలు.

**ఏప్రిల్ 2 తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**
గుమ్మడిదల మండలం పరిధిలోని మంబాపూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో హనుమాన్ విజయోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు అనంతరం గ్రామ యువకులు, చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. స్థానిక నాయకులు గ్రామస్తులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎలక్ట్రికల్ ఆటో ప్రారంభించిన సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

**ఏప్రిల్ 2 తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి స్టాప్ రిపోర్టర్.**
గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సి జి ఆర్ ట్రస్ట్ కార్యాలయం వద్ద ఆటో యూనియన్ అధ్యక్షులు శివ నూతన ఎలక్ట్రికల్ ఆటోను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభి. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతో ఉపయోగకరమని భవిష్యత్తులో ఇలాంటి వాహనాల వినియోగం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఆటో యూనియన్ అధ్యక్షులు శివ తీసుకున్న నిర్ణయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యనారాయణ, సూర్యనారాయణ ,ఆటో యూనియన్ సభ్యులు లక్ష్మీకాంత్, శ్రీశైలం, సి జి ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు



# భక్తి – సేవ – ప్రజలతో అనుబంధం... ఇదే మాద్రి పృథ్వీరాజ్ ప్రత్యేకత



**ఏప్రిల్ 2 తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి సంగారెడ్డి తాప్ రిపోర్టర్.**
లిపటాన్చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తి భావంతో శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న మాద్రి పృథ్వీరాజ్
లిఅలాగే పటాన్చెరు శాంతినగర్ హనుమాన్ మందిరంలో మాజీ జెడ్పిటిసి మాద్రి జైపాల్ తో కలిసి మరియు రామ మందిర్ వద్ద బంటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి తో కలిసి అన్న వితరణ చేసి సేవా భావాన్ని చాటారు.లి
లిఅలాగే పటాన్చెరువు పట్టణం వెంకటేశ్వర కాలనీలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి దేవేందర్ రాజు గారు.లి
లిపట్టణంలోని పలు కాలనీలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని ప్రజలతో కలిసిమెలిసి, వారి ఆనందంలో భాగమై నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారు.లి
లి“మానవ సేవే మాధవ సేవ” అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న నాయకుడు.లి
లి? ప్రజల మధ్య... ప్రజల కోసం... ప్రజలతో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.లి



# హనుమాన్ జయంతి సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమంలో రామప్రభు..



**తెలుగుజ్యోతి, మియాపూర్ ఏప్రిల్ 2:**
గురువారంరోజున హనుమాన్ జయంతి సందర్భంగా సంఘసేవకులు, ప్రజా నాయకులుఅట్టేపల్లి రామప్రభు మియాపూర్ విలేజ్ లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ల ఆలయసన్నిధిలో భక్తి శ్రద్ధలతో స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అలాగే అక్కడి భక్తులతో కలసి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా విఠల్ , శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన “అన్నసమారాధన”కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి వారి కుటుంబానికి హనుమంతుని దీవెనలు ఎల్లపుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రముఖులు, ప్రజలు, భక్తులు ఏ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223